GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 27-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు వలిగొండ పట్టణ కేంద్రంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు,యువజన సంఘాలు,కుల సంఘాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గ్రామపంచాయతీలో సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జి దశరథ, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ గౌడ్,మండల పరిషత్ కార్యాలయంలో జలేందర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద అంజని దేవి,వర్కింగ్ జర్నలిస్ట్ కార్యాలయం మరియు ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో మారగోని శ్రీనివాస్ గౌడ్,మాల మహానాడు ఆధ్వర్యంలో కూచుమల్ల నాగేష్, కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయం లో కొండూరు అంజయ్య గౌడ్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తిని లింగయ్య,సహదేవ్ గౌడ్,ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,కాసుల వెంకన్న,సాయిని యాదగిరి,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పేరుమండ్ల యాదగిరి,రాపోలు పవన్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని వరుణ్,కొండూరు సాయి,ఎక్కలదేవి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.











# సైబరాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అలాగే 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించుకుని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకుని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని వివరించారు. భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని సీపీ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవులన్నీ ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే నిర్వహిస్తున్నారని, ఇదే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కూడా రాజ్యాంగ పరిమితులల్లోనే తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళా సాధికారత, మహిళల ఓటు హక్కు వంటి హక్కులను రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా పలు దేశాల్లో రాజకీయ అస్థిరతలు, తిరుగుబాట్లు కనిపిస్తున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా నిలబడటానికి దృఢమైన రాజ్యాంగమే ప్రధాన కారణమని సీపీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల హక్కులను రక్షిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాల్లో ప్రతిభ కనబర్చిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం "పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ" అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సీపీ అభినందించి సన్మానించారు. అలాగే నలుగురికి అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్ సీ నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా (మైలార్దేవ్‌పల్లి పీఎస్), ఏఎస్ఐ కె. రవీందర్ రెడ్డి (రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్), ఏఎస్ఐ పొల్లంగారి సత్యనారాయణ రెడ్డి (మైలార్దేవ్‌పల్లి పీఎస్)లకు ఈ పతకాలను ప్రదానం చేశారు. అలాగే ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన 11 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు ప్రదానం చేశారు. వీరిలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్



గోనె సురేష్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ కుమ్మరి సురేందర్, కానిస్టేబుళ్లు అవుసుల పురుషోత్తం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ (ఎశీ టీ); లింగాల కరుణాకర్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్; ఎం. యాదయ్య, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్; సిద్దాపురం చంద్రశేఖర్, ఆర్‌టీఏఎం సెల్; కె. కిషోర్ బాబు, సీటీసీ సైబరాబాద్; రాజమోని జనార్ధన్, ఈచలాన్ విభాగం; ఇ. కృష్ణయ్య, ఆర్‌టీఏఎం సెల్; గొల్ల ప్రవీణ్ కుమార్, ఆర్‌టీఏఎం సెల్ సీపీ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, డబ్ల్యూ & సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏడీసీపీలు, ఏసీపీలు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, వివిధ సెక్షన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్ కు ఉత్తమ అధికారి పురస్కారం

**చౌటుప్పల్.జనవరి 26. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భోనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గతంలోనూ ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన కనబరిచిన ప్రతిభకు ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకోవడంతో ఈ సందర్భంగా తోటి పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన 15 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం.

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 26:** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మండలం లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ...వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన వారిని సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొత్తం 15 మంది వివిధ శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారిని మండల పరిషత్ కార్యాలయం లో సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు..ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో,చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సొసైటీ మాజీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ హెచ్ ఆర్ సి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని క్రైమ్ మిర్రర్ జనవరి 26 న్యూస్:** స్ఫూర్తి భవన్ లో జెండా ఎగరవేశారు. అనంతరం అఖ్తషి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు మాట్లాడుతూ పరాయిపాలన దశ్యాశృంఖాల కబంధ హస్తలను చేదించుకొని ఎందరో త్యాగధనుల స్ఫూర్తి తో మనకు స్వాతంత్ర ఫలాలు అందాయని అట్టి దేశానికి దిశ దశను నిర్దేషిస్తూ మనకు ఒక రాజ్యాంగం అవసరమని ఆ రాజ్యాంగ రచనకు నీతీ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చైర్మన్ గా ఏర్పాటు చేసి గొప్ప రాజ్యాంగం ఏర్పాటు చేసుకొని నేడు అందించిన రోజు అన్నారు. అందరు రాజ్యాంగంను అనుసరించి నడుచుకోవాలని ప్రతి పౌరుడికి రాజ్యాగమే దిక్సుచి అని దానిని అనుసరించి నడుచుకోవాలి అన్నారు. అనంతరం అందరికి ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య పాటలు పాడి అందరిని అలరించారు. ఈ వేడుకల్లో ఎన్ హెచ్ ఆర్ సి సీనియర్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, కరాటే రాజేశం, రామకృష్ణ, ప్రదీప్ కుమార్,రమణయ్య, వాసు, రాజమౌళి, యల్ వి రావు, శ్రీనివాస్ లక్ష్మణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26 న ప్రతి ఏటా నిర్వహించే గణతంత్ర దినోత్సవం లో భాగంగా ఆదివారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని బస్తి లోని రోడ్ నెం.01లో స్థానిక నేతలు, బస్తి వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనుభావులు, రాజ్యాంగాన్ని రచించి అమలుకు కృషిచేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ వారు వేసిన మార్గంలో నడుస్తూ దేశాన్ని రక్షించడంతో పాటుగా మరింత అభివృద్ధికి పాటుపడలన్నారు. అనంతరం పలువురు పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ విన్యాసాలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు, హనుమంత రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, కె.వి.రాజు, అనంత రాములు, అడెపు ప్రభాకర్, హనుమంత రెడ్డి, కన్నారావు, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రయ్య పాండు గౌడ్, మోహన్ రెడ్డి, వనం ఆంజనేయులు, సాంబశివుడు, రాజి రెడ్డి, శరత్ రెడ్డి, వసంత రెడ్డి, తాటి కిరణ, కనకయ్య ,ఎస్ యాదగిరి మేస్త్రీ, ఎల్లారెడ్డి, హెచ్ రాజు రెడ్డి,కనకా రెడ్డి, జగదీష్, నరసింహ, జగన్మోహన్ రెడ్డి, వీరయ్య ముదిరాజ్, నరసింహులు, రాజేందర్, గజేంద్ర రెడ్డి, మోహన కృష్ణ .శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జగన్, భాస్కర్ గౌడ్, భాస్కర్ గుప్తా, రమేష్, చంద్రారెడ్డి. లక్ష్మి, అరుణ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మర్రిగూడ తహసీల్దార్

**గణతంత్ర దినోత్సవ వేళ నిరుపేదలకు అండగా జక్కర్తి శ్రీనివాస్**



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):-** అధికారం అంటే కేవలం కార్యాలయానికి పరిమితం కాదని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే అసలైన పరమార్థమని మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ నిరూపించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆయన తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. నిరుపేదలు, అనాథల కన్నీళ్లు తుడుస్తూ, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన స్నేహితుల సహకారంతో పేదలను ఆయన అక్కున చేర్చుకున్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఒక అడుగు ముందుకు వేసి, సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు. తన స్నేహితుల బృందాన్ని సమన్వయం చేసుకుని, 2 లక్షల 80 వేల రూపాయల నిధిని సేకరించారు. ఈ మొత్తాన్ని మండలంలోని అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న 20 కుటుంబాలకు పంపిణీ చేశారు.కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, నిజమైన అర్హులకు ఆ సాయం అందాలనే ఉద్దేశంతో, మండలంలోని వివిధ గ్రామాల్లో సర్వే చేసి బాధితులను ఎంపిక చేశారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల చదువుల కోసం, ఆసరా లేని నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు, ఆరోగ్య బాధితులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ, వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఈ నగదును అందజేశారు. మనం సంపాదించే దాంట్లో కొంత భాగం, సమాజానికి తిరిగి ఇవ్వడం వల్ల కలిగే తృప్తి వెలకట్టలేనిదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున ఈ చిరు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పై ప్రశంసల వెల్లువ. తహసీల్దార్ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారి తన విధి నిర్వహణతో పాటు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఇతర అధికారులకు, ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, లక్షల రూపాయల మేర సాయం అందించడం, మర్రిగూడ మండల చరిత్రలో ఒక ప్రత్యేక సందర్భమని స్థానిక నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు ఆయన స్నేహితులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నగదు అందుకున్న కుటుంబాలు, తమ కష్టకాలంలో ఆదుకున్న తహసీల్దార్ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

# నాంపల్లి సీఐ దూది రాజుకు ఉత్తమ సేవా పురస్కారం
## జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**నల్లగొండ ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):-** శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేస్తూ, వృత్తిపరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ (జ×) దూది రాజును జిల్లా యంత్రాంగం అభినందించింది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ల చేతుల మీదుగా సీఐ దూది రాజు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నాంపల్లి సర్కిల్ పరిధిలో లాఅండ్ఆర్డర్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ, అంకితభావంతో విధులను నిర్వర్తించడం, తన పరిధిలోని నేరాలను అదుపు చేయడంలో కీలక పాత్ర పోషించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది.. ఈ సందర్భంగా సీఐ దూది రాజు మాట్లాడుతూ.. తన విధి నిర్వహణను గుర్తించి, ఈ పురస్కారాన్ని అందించినందుకు గాను జిల్లా ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. సీఐ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు తోటి అధికారులు, సిబ్బంది, స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**మక్తమాదారం సర్పంచ్ నరసింహ గౌడ్ ఉపసర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మక్త మాదారం గ్రామ సర్పంచ్ నరసింహ గౌడ్ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది.మక్త మధారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్ సహకారంతో నిర్వహించిన కడ్తాల్ మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్లో మొత్తం 18 టీంలు పాల్గొన్నారు. మొదటి బహుమతి కడ్తాల్ టీమ్ కైవసం చేసుకోగా రెండవ బహుమతి రావిచేడ్ టీం గెలిచింది. సలార్ పూర్ టీమ్ మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సర్పంచ్ ఉప సర్పంచ్ స్థానిక ఎస్సై కలిసి తో బహుమతులు అందజేశారు. విజేతలకు షీల్డ్ లతో పాటు మొదటి బహుమతి 15 వేల రూపాయలు, రెండో బహుమతి 10వేలు, మూడో బహుమతి రూ,5వేలు నగదును క్రీడాకారులకు అందజేశారు. టీషర్ స్పాన్సర్ ఎల్పీ గౌడ్, సర్పంచ్ నరసింహ గౌడ్, వార్డు సభ్యులు శ్రీకాంత్ మర్ల యాదయ్య మైసమ్మ మహేశ్వరి సరిత యాదయ్య యాదగిరి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాజీ ఉప సర్పంచ్ బండి గణేష్ మాజీ ఎంపిటిసి చంద్రమౌళి ఆర్గనైజర్స్ చందు నరేందర్ బాలకృష్ణ శేఖర్ గౌడ్ మహేష్ గౌడ్ మహేష్ దేవి ప్రసాద్ విజయ్ సురేష్ దేవేందర్ బండి సిద్ధూ చిన్న మధు యాదవ్ శివకృష్ణ మరల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందాలి: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నల్లగొండ (క్రైమ్ మిర్రర్):-** భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాల వల్లనే నేడు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా తన నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగమే మన రక్షణ కవచమన్నారు. భారతదేశం పూర్తిస్థాయిలో ప్రజాపాలన దిశగా అడుగులు వేయడానికి, రాజ్యాంగమే పునాది అని ఆయన కొనియాడారు. ప్రతి సామాన్యుడికి అభివృద్ధి ఫలాలు అందాలనే ఆకాంక్షతో, ఎంతోమంది మేధావులు కష్టపడి, మన రాజ్యాంగాన్ని రూపొందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని, అధికరణల వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో మన హక్కులను మనం సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు.స్వేచ్ఛ, సమానత్వమే లక్ష్యమని, ప్రజలందరూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా స్వేచ్ఛగా, గౌరవంగా జీవించినప్పుడే, గణతంత్ర వేడుకలకు అసలైన సార్థకత లభిస్తుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాజ్యాంగ బద్ధంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే, బాధ్యతగల పౌరులుగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలి చేత జెండావిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ మాదిగ విద్యార్థి, యువత ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికురాలు బోయ యాదమ్మ చేత జాతీయ జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా దేశంలో అసమానతలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయని అన్నారు. ఒకవైపు అభివృద్ధి అంటూనే మరోవైపు నిరుద్యోగం, ఆకలి చావులు, దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతూ ఉన్నాయి. ఈ అసమానతలు తగ్గి రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందడం కోసం యావత్ భారత ప్రజానీకం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలక రాజు చందన రాజు, మాజీ సర్పంచులు కట్టెల బిక్షం, మానుపాటి సతీష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, న్యాయవాది కట్టెల లింగస్వామి, మాదిగ విద్యార్థి, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య వృద్ధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, దుస్తులను అందజేశారు. వృద్ధులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వహణలో ప్రభుత్వంతోపాటు సంస్థలు, మానవతావాదులు తోడ్పాటు అందించాలని నిర్వాహకులు వెంకటయ్య కోరారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ పి పద్మ, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన రమేష్ బాబు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కొంపల్లి లోని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నూతన భవనం పై వాసవి క్లబ్స్ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు సోమవారం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. 2026 సంవత్సరంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రమేష్ బాబు తో పాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జాతీయ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ కార్పొరేటర్లు మహిపాల్ యాదవ్, నగేష్ నాయక్ కు లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్యామ్ లేటి కృష్ణ, రామస్వామి, అశోక్, జగన్, శంకర్ నాయక్, సర్దార్, నరేష్, సురేష్, మోహన్ రెడ్డి, సురేష్ నాయక్, అశోక్, ఫిరోజ్, అఫ్రోజ్, ఇమ్రోజ్, శెంకర్ నాయక్, జాశ్వ, సుధాకర్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు డ్రగ్స్ నిర్మూలన కోసం పాదయాత్ర

## పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 25(క్రైమ్ మిర్రర్):** “నిషా ముక్త్ భారత్ మూమెంట్” హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన “నిషా ముక్త్ భారత్ మూమెంట్” అఖిల భారత పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా సశీస్థాన్ నారాయణపురం (రాచకొండ) నుండి అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపూర్ మండల కేంద్రంలోని అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వద్ద, రాబోయే అఖిల భారత పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ దైవ అనుగ్రహం కోసం సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని శంకర్ స్వామి చేతుల మీదుగా హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బొల్లోజు శ్యామ్ కుమార్, నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ, డ్రగ్స్,మద్యం, సిగరెట్లు, గుట్కా, పాన్ వంటి మత్తు పదార్థాలు నేడు సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు పెనుముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిపై ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అమలు చేస్తున్న మద్యం నియంత్రణ పాలసీ ఒక గొప్ప ప్రజాహిత సాధనగా నిలిచిందని పేర్కొంటూ, ఆయనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని మిగతా ఎమ్మెల్యేలు కూడా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మద్యం నియంత్రణపై నూతన పాలసీలను తీసుకురావాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. పాదయాత్ర ద్వారా గ్రామగ్రామానా తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని





తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఎల్లంకి గ్రామ నివాసులు అవనిగంటి మల్లేష్, హరి ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి వార్డు సభ్యులు సూర పెల్లి వెంకటేష్, ట్రస్టు సభ్యులు చెన్నోజు సాయినాథ్, కారింగ సిద్ధూ, మేకల వెంకటేశం, సికిలామెట్ల శశికాంత్, వడ్డేపల్లి వంశీ,మక్తల్ సాయిరాం, సికిలామెట్ల నరేష్ కుమార్,వార్డు మెంబర్లు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ,కట్ల వనజ భాస్కరాచారి,నీళ్ల అనిత శంకర్, చింతల సత్యనారాయణ శైలజ,చిలివేరు రమాదేవి శంకర్,సభావాత్ రఘునాయక్,యూసఫ్, వెంకం భావి తండా సర్పంచ్ పానుగోతు బాలు నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్,గడ్డం యాదగిరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా జనగాం గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద కూడలిలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన నాయకులు కొండూరు వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగానే నేడు భారత ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బైకని రాజు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర



యూనివర్సిటీల ఇంచార్జీ రహమాన్,సీనియర్ నాయకులు కొండూరు స్వామి,నాతి కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయ,మాజీ ఉప సర్పంచ్ కొండూరు మల్లేష్,యువజన సంఘం నాయకులు ఐతరాజు కిరణ్,రవి,రాజు,కప్పల కిరణ్, శనిగల నరేష్,నాతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరశీ ...

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహబూబ్ పేట్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి శేరిలింగంపల్లి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగుర వేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గణేష్ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోగమని అభినందించారు. పేద ప్రజలు, పార్టీకి చేస్తున్న సేవలు పార్టీ గుర్తించి గణేష్ కు మంచి అవకాశం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం లో పలు



పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.



## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** పీజేఆర్ స్టేడియం చందానగర్ లో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపిన రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ దేశ ప్రజలందరికీ..దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి ప్రాణాలను సైతం లెక్కచేయని విరులందరినీ మనం స్మరించుకోవాల్సిన సమయం ఇదిఆత్యాగధనులు, స్ఫూర్తిప్రధాతలను గౌరవించుకుంటూ దేశ నవనిర్మాణంలో భాగస్వాములవడం మనందరి బాధ్యత. ప్రపంచపటంలో భారత్ ను సర్వతోముకాభివృద్ధి దిశగా అడుగు లేయించడంలో అండగా నిలవాలని కోరుకుంటూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి కాబట్టి ప్రజలందరిని చైతన్యవంతం చేసి వారికి హక్కులపై అవగాహన కల్పించడంలో పేదలకు సేవ చేసే కార్యక్రమంలో స్పందన సేవా సంస్థ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యాము,పి జే ఆర్ స్టేడియం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బేకరీ ఆనంద్, షేక్ సలీం, అలిగే వినోద్, అబ్బురబోయిన రవి, షేక్ హాజీ, కోళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ డివిజన్ పరిధిలో లో నీ సాయి నగర్ అయ్యప్ప సొసైటీ,మెగా హిల్స్, గుట్టల బేగంపేట్ వడ్డెర బస్తి, కాకతీయ హిల్స్ వివిధ ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలు గణతంత్ర ఆత్మను చాటడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి**

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూర్(ఎం), జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లింగరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఆత్మకూరు (ఎం)మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 77 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ సమానత్వం లౌకికతత్వం న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా గ్రామ అభివృద్ధి విషయంలో రాజకీయం చెయ్యొద్దు అందరం కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దిదాలని అన్నారు. అనంతరం



వైయస్సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలుగా గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మచ్చేందర్ ఉపసర్పంచ్ ఇంజమూరి బిక్షపతి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ మిర్రర్ క్యాలెండర్ ఆవిష్కరించిన

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో క్రైమ్ మిర్రర్ క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వెటర్నరీ సిబ్బంది ఔదార్యం

**వెటర్నరీ సిబ్బంది ఆర్థిక సహాయం**



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండల వెటర్నరీ సిబ్బంది తమ ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని రాపల్లికోట గ్రామ గోపాలామిత్ర రాజబాపు సోదరుడు అనారోగ్యం తో ఇటీవల మరణించాడు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాపు గౌడ్, డాక్టర్ మల్లేశం ఆదేశాల మేరకు గురువారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తిరుపతి, నాగభూషణం, గోపాల మిత్ర బాణయ్య, ముదాస్సిర్, లక్ష్మణ్, లావణ్య, పశు వైద్య మిత్రులు ముత్యాల రమేష్ గౌడ్, సంతోష్ లు పాల్గొన్నారు.

## మాదాపూర్ వార్డ్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో డీ.సీ. బాలకృష్ణ , కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పుల్లాయిగూడెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**రాజ్యాంగ స్ఫూర్తితోనే గ్రామ వికాసం - సర్పంచి నరాముల రామలింగయ్య**

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం), జనవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచి నరాముల రామలింగయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచి నరాముల రామలింగయ్య ప్రసంగిస్తూ.. “మహనీయుల త్యాగాల వల్ల సిద్ధించిన ఈ స్వాతంత్ర్యాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రతి పౌరుడు అనుభవించేలా చూడటమే మన లక్ష్యం. పుల్లాయిగూడెం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి“ అని కోరారు.గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని,స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 77 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ,సమానత్వం,లౌకికతత్వం,న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల చౌరస్తాలో 77 వ.గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రావిర్యాలలో మొదటిగా ఎగిరే త్రివర్ణ పతాకం

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం రావిర్యాలలో 77 వ.గణతంత్ర దినోత్సవం గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఏది ఏమైనా రావిర్యాలలో మొట్ట మొదటిదిగా ఎగిరే త్రివర్ణ పతాకం. ఉదయం 7 గంటల 30 ని "లకు గోనెమోని కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ యువకులు , ప్రజా ప్రతినిధులు ఉదయం 7గంటల 30 ని వరకు గాంధీ చౌరస్తా కు చేరుకొని గ్రామ ప్రజల సమక్షంలో జెండా కార్యక్రమాన్ని నిర్వహించరు.గత 38 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది.ఈ సందర్భంగా గోనెమోని కుమార్ మాట్లాడుతూ.. స్వతంత్ర పోరాటంలో అమరులైన స్వతంత్ర సమర యోధులను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి జేజేలు పలికారు.అనంతరం సీట్ల పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో గ్రామ యువకులు,ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# వే మేకర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూల పంపిణీ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) జనవరి 26:** వే మేకర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాల పాఠశాల విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో స్పోర్ట్స్ డ్రెస్‌లు, షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ వల్లూరి ఏసుదాస్ ముఖ్య అతిథిలు కావూరి సుధ సుజాత మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని అలవాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మజ్జిగ బాలరాజు మాట్లాడుతూ, వే మేకర్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని,ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయని అన్నారు. ఈ సహకారంతో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంభోజు దనమ్మ శంకరయ్య ,ఉపసర్పంచ్ యాస జనార్దనరెడ్డి, కార్యదర్శి



రాఘవేంద్ర,ఏపీపీసీ చైర్మన్ కళమ్మ,ఫౌండేషన్ సభ్యులు వడపర్తి ఉదయ్,ఎండీ అలిమ్, సంబరాజు,వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు,మిత్ర యువజన సంఘం అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్ గౌడ్,ఆదర్శ యూత్ అధ్యక్షులు యం మహేష్,మహిళా సంఘాల సభ్యులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వ చాటుకున్న లోయపల్లి 3వ వార్డు మెంబర్ కొర్ర బాలు నాయక్

**మంచాల, జనవరి 26(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామం లో చదువుకున్న పాఠశాల పై మమకారం: రూ. 20 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వార్డు సభ్యుడు కొర్ర బాలు నాయక్ తాను చదువుకున్న బడికి ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో, మంచల్ మండలం లోయపల్లి గ్రామ మూడో వార్డు సభ్యుడు కొర్ర బాలు నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భద్రత దృష్ట్యా తన సొంత నిధులు రూ. 20,000 వెచ్చించి సీసీటీవీ (సీసీటీవీ) కెమెరాలను ఏర్పాటు చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు కొర్ర బాలు నాయక్ ప్రాథమిక విద్యను ఇదే లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో, పాఠశాల ఆవరణలో నిఘా పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా పాఠశాలలో నెలకొన్న భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక కెమెరాలను అమర్చారు.కొర్ర బాలు నాయక్ స్పందన నేను ఈ స్థాయికి రావడానికి పునాది వేసిన నా పాఠశాలకు సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. విద్యార్థులు సురక్షితమైన వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతోనే ఈ కెమెరాలను ఏర్పాటు చేశాను. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను, అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో



భాగంగా లోయపల్లి గ్రామ సర్పంచ్ రఘురామ్, ఉపసర్పంచ్ బొడ్డుపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండేటికర్ మహేందర్ జి, కొర్ర శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ శ్రీపగడ వేణుగోపాల్,మాజీ సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారింగు జంగయ్య, సీనియర్ నాయకులు దండేటి రామచంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు శివ శంకర్, జానయ్య, 8వ వార్డు సభ్యులు నూతన గంటి వెంకటేష్,12 వ వార్డు మెగావత్ బిచ్చి& సేవ్య నాయక్ బాయ్ కాడి శంకర్ వార్డు మెంబర్ కొర్ర లింగ నాయక్, యువజన సంఘాలు లోయపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయుని బృందం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత ప్రజల దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### మాల మహానాడు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి,సీనియర్ నాయకులు



రాపోలు పవన్ కుమార్,నీలం నరేందర్ హాజరయ్యారు. మండల,జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఒడిదొడుకులకు ఓర్చి రాత్రింబవళ్ళు కష్టపడి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల భారత ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రాలను అందించిన గొప్ప మేధావి అని,ఆయన కొందరివాడు కాదని భారత దేశ ప్రజలకు దేవుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరునికి ఉండాలని రాజ్యాంగానికి భంగం కలిగించినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న,మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సాంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్,వెలువర్తి గ్రామ అధ్యక్షుడు కూచిమల్ల నాగేంద్రప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకుడు దేశపాక కృష్ణస్వామి సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాగును కాటేస్తున్న 'నకిలీ' విషం: అన్నదాత భయమే పెట్టుబడిగా రసాయన మాఫియా పంజా!"

## కొత్తగా రాబోతున్న 'పురుగుమందుల నిర్వహణ బిల్లు2025' ఈ నకిలీ దందాకు చరమగీతం పాడుతుందా



హైదరాబాద్, జనవరి 26(క్రైమ్ మిర్రర్): ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, మార్కెట్ మాయాజాలం మరోవైపు నకిలీ విత్తనాలు ఇంకో రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటికి తోడు, నకిలీ పురుగుమందుల విషం సాగును లోపల నుంచే మెల్లగా చంపేస్తోంది. పంటను కాపాడాలన్న రైతు ఆందోళననే పెట్టుబడిగా మార్చుకుని, రసాయన మాఫియా లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. ఈ ప్రమాదకర దందాకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కాలం చెల్లిన పాత చట్టాల స్థానంలో, పురుగుమందుల నిర్వహణ బిల్లు2025'ను ప్రతిపాదించి, నకిలీ తయారీదారుల ఆటకట్టించేందుకు రంగం సిద్ధం చేసింది..

### భయం చుట్టూ విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం

నేటి వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం ఒక అవసరం కాదు రైతుకు ఒక అత్యవసర పరిస్థితిగా మారిపోయింది. పంటలో చిన్న తెగులు, పురుగు కనిపించినా, "మొత్తం పంట నాశనం అవుతుందేమో" అన్న భయం రైతును వెంటాడుతుంది. అదే భయాన్ని అవకాశంగా మలుచుకుని, కొన్ని కంపెనీలు నాణ్యత లేని రసాయనాలను ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో మార్కెట్లోకి నెట్టేస్తున్నాయి. నిపుణుల అంచనాల ప్రకారం, దేశంలో ఏటా రూ.6,0008,000 కోట్ల వరకు నకిలీ పురుగుమందుల వ్యాపారం సాగుతోంది. రైతు పెట్టే పెట్టుబడిలో దాదాపు 25 శాతం నేరుగా నష్టంగా మారుతోందన్నది చేదు నిజం...

### నకిలీల కాటు రైతుకే కాదు,వ్యవస్థకే ముప్పు

నకిలీ పురుగుమందుల ప్రభావం రైతు జేబుతోనే ఆగిపోవడం లేదు. వ్యవసాయ వ్యవస్థ మొత్తం దీని వల్ల దెబ్బతింటోంది. రోగాలు తగ్గకపోగా పంట ఎండిపోవడం, పెరుగుదల ఆగిపోవడం దిగుబడులు పడిపోవడంతో రైతు అప్పుల ఊబిలోకి జారుకోవడం.

### భూసారం క్రమంగా నాశనం కావడం


భూగర్భజలాలు,పర్యావరణం కలుషితం కావడం ఇవే కాకుండా, పిచికారీ సమయంలో సరైన రక్షణ లేకపోవడం వల్ల రైతుల్లో శ్వాసకోస వ్యాధులు, చర్మ సమస్యలు పెరుగుతున్నాయి. చివరికి ఆ విషపదార్థాలే మన ఆహారంలోకి చేరి సామాన్యుడి ఆరోగ్యానికీ ముప్పుగా మారుతున్నాయి..

### లికొత్త చట్టం: నకిలీ రాయుళ్లకు భయం కలిగించేనా!

ప్రస్తుతం అమల్లో ఉన్న 1968 నాటి కీటక నాశిని చట్టం నేటి పరిస్థితులకు సరిపోవడం లేదు. నామమాత్రపు జరిమానాలు, బలహీన శిక్షలు నకిలీ మాఫియాకు ఎలాంటి భయం కలిగించలేకపోయాయి. ఈ లోపాలను సరిదిద్దేందుకే కేంద్ర ప్రభుత్వం లి'పురుగుమందుల నిర్వహణ బిల్లు2025'లిను తీసుకొచ్చింది. ఈ బిల్లుపై ఫిబ్రవరి 4లోపు అభిప్రాయాలు, సూచనలు పంపాలని కేంద్రం కోరింది..

### కఠిన చట్టం.. రైతుకు రక్షణ కవచం

వ్యవసాయ రంగంలో తిష్టవేసిన నకిలీ మాఫియా అంతానికి ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ నూతన నిబంధనలు అన్నదాతకు కొండంత అండగా నిలుస్తున్నాయి.



ముఖ్యంగా: శిక్షల కొరడా – నకిలీలకు చెక్: నకిలీ లేదా నిషేధిత పురుగుమందుల తయారీ, విక్రయాలే లక్ష్యంగా విధిస్తున్న రూ. 50 లక్షల గరిష్ఠ జరిమానా, ఐదేళ్ల జైలు శిక్ష వంటి నిబంధనలు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఇది కేవలం శిక్ష మాత్రమే కాదు, నకిలీల సామ్రాజ్యాన్ని వేళ్లతో సహా పెకిలించే గట్టి హెచ్చరిక. డిజిటల్ పర్యవేక్షణ – పారదర్శక ప్రయాణం: 'క్యూఆర్ కోడ్' ( క్యూఆర్ కోడ్) ఆధారిత ట్రేసిబిలిటీ వ్యవస్థ ద్వారా ప్రతి బాటిల్ ప్రయాణాన్ని తయారీ కేంద్రం నుండి రైతు పొలం వరకు డిజిటల్ పద్ధతిలో ట్రాక్ చేయడం సాధ్యమవుతుంది. ఈ సాంకేతిక అడ్డుకట్టతో సరఫరా గొలుసులో నకిలీలు ప్రవేశించే అవకాశమే లేకుండా పోతుంది. పరిహార హక్కు – తక్షణ న్యాయం: నాణ్యత లేని మందుల వల్ల పంట నష్టపోతే, రైతు కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా కంపెనీల నుంచే పరిహారం పొందే వెసులుబాటు కల్పించడం ఒక విప్లవాత్మక మార్పు. ఇది రైతుకు ఆర్థిక భరోసాతో పాటు చట్టబద్ధమైన రక్షణను నిర్ధారిస్తుంది. కఠిన నియంత్రణ – లైసెన్సుల రద్దు: కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, నిబంధనలు ఉల్లంఘించే డీలర్లు తయారీదారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే అధికారం అధికారులకు ఇవ్వడం అభినందనీయం. ఈ చర్య వ్యవసాయ ఇన్‌పుట్ల రంగంలో జవాబుదారీతనాన్ని పెంచి, నైతిక విలువల తో కూడిన వ్యాపారానికి మార్గం సుగమం చేస్తుంది.

### అప్రమత్తతే రైతును కాపాడేది

"నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల నియంత్రణకు చట్టాలు ఎన్ని కఠినంగా రూపొందించినప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతు అప్రమత్తతే అన్నింటికన్నా బలమైన రక్షణ కవచం. ప్రతి కొనుగోలులోనూ పారదర్శకత ఉండాలి; కంపెనీ పేరు, బ్యాచ్ సంఖ్య స్పష్టంగా నమోదైన 'పక్కా బిల్లు' తీసుకోవడం రైతు బాధ్యత మాత్రమే కాదు, మోసపోతే పోరాడేందుకు ఒక ఆయుధం కూడా. డీలర్ల వ్యాపార ప్రయోజనాలకు ప్రభావితం కాకుండా, వ్యవసాయాధికారుల శాస్త్రీయ సలహాలకు పెద్దపీట వేయాలి. అనవసర రసాయన ప్రయోగాలతో సాగును సంక్షోభంలోకి నెట్టకోకుండా విజ్ఞతతో వ్యవహరించాలి. ఎక్కడ నకిలీల ఆనవాళ్లు కనిపించినా, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తనతో పాటు తోటి రైతుల ప్రయోజనాలను కాపాడే సామాజిక బాధ్యతను ప్రతి కర్షకుడు స్వీకరించాలి." అన్నదాతను పట్టి పీడిస్తున్న నకిలీల బెడదను అరికట్టడం వ్యవస్థల కర్తవ్యమే కాదు, సామాజిక బాధ్యత కూడా. చట్టాల అమలులో కఠినత్వం, కార్పొరేట్ శక్తుల ప్రలోభాల నుంచి రైతుకు రక్షణ కల్పించినప్పుడే సాగు లాభసాటిగా మారుతుంది. అవగాహనతో కూడిన శాస్త్రీయ సాగు వైపు రైతు అడుగులు వేయడమే 'రైతే రాజు' నినాదానికి అసలైన సార్థకత." జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) జనవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయితీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన గ్రామ ప్రథమ పౌరురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్.ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు,అధికారులు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు మరియు అఖిలపక్ష నాయకులు, వివిధ పాఠశాలల బాల బాలికలు ఉపాధ్యాయులు,యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన చల్ల రమేష్ రెడ్డి
- పాల్గొన్న సూరారం గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు



క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి: సోమవారం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని చౌరస్తా ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని సూరారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ రమేష్ రెడ్డి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం స్వతంత్ర, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భంగా ఈ రోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినందనీయమని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మనదని రమేష్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, మడక ప్రతాపరెడ్డి, చల్ల మహేష్ రెడ్డి, చల్ల శంకరి, తులసి మహేష్, ఎల్లంకి రవీందర్, చల్ల రాజిరెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి, కోడేటి లక్ష్మారెడ్డి, ఓడేటి రాజిరెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, బండం లచ్చయ్య, తుడిచర్ల దుర్గయ్య, ఓడేటి రవీందర్, దాసరి సాగర్, శేఖర్, కొత్తూరు లచ్చయ్య, వార్డు మెంబర్లు మరియూ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

- ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ప్రిన్సిపల్ బి శిరీష



చౌటుప్పల్, జనవరి 26, క్రైమ్ మిర్రర్: విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించుకొని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి శిరీష జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని తెలిపారు. స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా
- పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 26:** స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన, ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశ గౌరవానికి ప్రతీక అయిన మువ్వన్నెల జెండాను ఆయన ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానాబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేపి జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త మరియు జిల్లా వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు అమర బోయిన ఉపేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా పాత్ర అత్యంత కీలకమని, సమాజంలోని సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. చివరగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ కార్యక్రమానికి హాజరైన అతిథులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీ.బీ.జే.ఏ జిల్లా కోశాధికారి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా, కార్యదర్శి నాయిని స్వాతి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను, ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగిలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం, ఈ.సి రాంబాబు, పాగా యోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్, కుమార్, కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ, వి.నరేష్, పి.సంతోష్ కుమార్, టి.రామక్రిష్ణ, కె.నాగరాజు, సి.హెచ్. పూర్ణ చందర్, అల్లావుద్దీన్, మధు బంక, ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

- టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 26:** ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మొదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు,శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి



**చౌటుప్పల్. జనవరి 26. క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించుకొని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి శిరీష జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని తెలిపారు. స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం అహింస శాంతి సంఘీభావం సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన
- జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మంప్రతినిధి జనవరి 26:** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయమైన 'తెలంగాణ భవన్' నందు భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ , జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. నేడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన అత్యంత శుభదినం అని, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సుదినమని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, తిరుమలయపాలెం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమ్మర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్ లు శ్రీవిద్య, శీలంశెట్టి రమా వీరభద్రం, తోట రామారావు, బత్తుల మురళి, ముత్యాల వెంకటప్పారావు, మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బుర్హాన్, ఆసిఫ్, నాయకులు సద్దాం షేక్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, (కార్మిక విభాగం) పాషు, (ఆటో యూనియన్) సత్తార్, షకీనా, చీకటి రాంబాబు, సతీష్, ఉస్మాన్, మునాఫ్, ఇలియాస్, వెంకట్ మరియు తదితర జిల్లా స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నేమూరి శంకర్ గౌడ్



**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్‌బి కాలోని 5వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసైనికులు, వీర మహిళల సమక్షం లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీష, వివిధ నియోజకవర్గా నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు.. ప్రజాస్వామ్యానికి వెన్నుపోట్లు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ.. అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదు. కన్నతల్లి లాంటి పార్టీని, నమ్మిన ప్రజలను మోసం చేసిన ద్రోహులు వారని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న నిరసన చేపట్టాయి. అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల పర్వంపై నిప్పులు చెరిగారు.

**అంబేద్కర్ మళ్ళీ పుట్టాల్సిన పరిస్థితులు ఏర్పడినవి....**

ఈ సందర్భంగా మాజీ కనీస వేతనాల బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, సిగ్గుచేటు. నేటి నాయకుల తీరు చూస్తుంటే.. వీరి భరతం పట్టడానికి అంబేద్కర్ గారు మళ్లీ పుట్టి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేదన



వ్యక్తం చేశారు. ఎవరు బీ-ఫాం ఇస్తే గెలిచారో, ఏ గుర్తు చూసి ప్రజలు ఓట్లు వేశారో.. ఆ పార్టీని, ప్రజలను నట్టేట ముంచడం హేయమైన చర్య. దైవసాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వీరు ప్రజాస్వామ్య వాదులా? లేక పదవీ వ్యామోహంతో కక్కుర్తి పడేవారాని ఘాటుగా ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టేలా, పార్టీ మారిన వారిని శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించేలా రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ సాక్షిగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారీగా తరలివచ్చిన ఉద్యమకారులు నిరసన కార్యక్రమంలో ప్లకార్డులు చేబూని నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎర్రబెల్లి సతీష్ రావు**

**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్, షంషీగూడ డివిజన్ ల లోని పలు కాలనీలలో జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజలందరికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ మన దేశ గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత, ప్రాముఖ్యతల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆయా కలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి, నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు, కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సిఐ కెవి సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిఐ, ఎస్ఐ కు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ మేమంటూ, సీట్లు అందజేశారు. అధ్యక్షులు జనపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం జెండా కార్యక్రమము కాలనీవాసులు, కమిటీ సభ్యులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. నిర్వహించుకున్నాం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్, కిషోర్, సునీల్ పటేల్, వెంకటేశ్వరరావు, రాఘవేందర్, సూర్యనారాయణ, కేవీ రావు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమే అని అన్నారు. పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, చర్ల రామ కృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, దాకురి అక్కిరెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సాయి బాబా, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, నరహరి గౌడ్, మహేందర్ రెడ్డి, దాకురి రాజేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెట్టి, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, స్వామి, నాగరాజు, రవి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, మహేష్, వెంకట్ రెడ్డి, రవి, కృష్ణా రెడ్డి, భాస్కర్, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు, ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**బాలానగర్, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఖాదర్, రుక్మొద్దీన్, మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో కలిసి ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ కో- ఆర్డినేటర్ అడ్వకేట్ హుస్సేన్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందిగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు మాదారి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సీనియర్ సభ్యులు పి తిరుపతయ్య యాదవ్, ఎండీ. హలీమ్ భాయ్, వాహద్, శంకర్ గౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ సోను తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో మహానుభావుల కృషితో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాశం నగర్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాలు ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు, మతాలు, కులాలు, పౌరహక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం జరగాలని, రాజ్యాంగం అంబేద్కర్ రూపొందించారన్నారు.

# కంఫర్ట్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ జనవరి 26 న్యూస్ :** కమన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ సౌమ్య గార్లు మన దేశం గురించి చక్కని సందేశాన్ని ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ముందుకు సాగుతూ మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, ఎస్. ఐ కొట్టే ప్రసాద్, వార్డ్ మెంబర్ మల్లరపు మానస, గుడిసెల లింగ స్వామి, టి. రాజు, లల్లు, గార్లు పాల్గొన్నారు. పిల్లలు చక్కని నృత్యాలతో అలరించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లితండ్రులు పిల్లలు కనబరిచిన అద్భుత ప్రతిభ చూసి చాలా సంతోషపడ్డారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, పర్వీన్, వహీదా, మౌనిక, సంధ్య, జ్యోత్స్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, స్పందన, షాహానాజ్, చంద్రలేఖ, శరణ్య, మౌనిక పాల్గొన్నారు.

# కేస్లాపూర్ నాగోబా ను దర్శిం చుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుడి రాజు ఆధ్వర్యంలో మహంకాళి నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహంకాళి నగర్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో మహంకాళి నగర్ ప్రాంతం మార్మోగింది. కార్యక్రమం మొత్తం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగ ఫలంగా సిద్ధించిన స్వాతంత్ర భారత దేశంలో జనవరి 26 1950 న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ఉండి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జి.దశరథ,మండల అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ వి.యుగంధర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, ఆర్ఐ ఐలాపురం నాగేష్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,ఎల్లంకి మహేష్,సుద్దాల సాయికుమార్,ప్రెస్ క్లబ్ సభ్యులు కూచిమల్ల నాగేష్, రెబ్బ కుమారస్వామి, బల్గూరివెంకటరెడ్డి,మార్క భగవంత,నీలం నరేందర్,దేశపాక కృష్ణస్వామి,బోడిగె సుదర్శన్, పాల్గొన్నారు.

# మోతీనగర్ చౌరస్తాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 26 (క్రైమ్ మిర్రర్) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్ చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు నాగుల సత్యం ,మోహన్ రెడ్డి, కండోదర్, రవీందర్ ,నర్సింహా రెడ్డి, ధర్మయ్య, దినేష్, శ్రీకాంత్, అశోక్ ,నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# 46వ డివిజన్ లో వాడవాడనా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** స్థానిక 46వ డివిజన్ జూబ్లీ పుర సారధి నగర్ ల లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడన పండుగలా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పలుచోట్ల జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, మహనీయుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజలకు సుపరిపాలన అందుతుందని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి వంటి వాడని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి పౌర హక్కులు కల్పించిందని అందరూ స్వేచ్ఛ సమానత్వంతో తమ జీవితం కొనసాగించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ఇచ్చిన అవకాశం వల్లనే రిజర్వేషన్ల ద్వారా మాలాంటి ఎంతోమందికి రాజకీయ అవకాశాలు వచ్చాయని తద్వారా తమ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం దొరికిందని ప్రజలందరీ సహకారంతో రానున్న రోజుల్లో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో డివిజన్ ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని, పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్పర్శ సామాజిక వేదిక వారి సహకారంతో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ గారు బహుమతి ప్రధానోత్సవం చేశారు. శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మరియు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మే రామకృష్ణ, కాటం కొమరయ్య, కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య, అచ్చిని వెంకటేశ్వర్లు, వేముల సత్యనారాయణ, కన్నం రమేష్, చల్లా సైదులు, సోమన బోయిన కుమార్, గొట్టిపర్తి నాగేశ్వరరావు , గోధుమల శ్రీనివాస్, గోనెల రవిశంకర్, తుపాకుల మధు, మరాటి బీరేష్, షేక్ హిమాం, నజీర్, కొత్తపల్లి రామకృష్ణ, మన్నే హరికృష్ణ , ఘర్షకోటి నారాయణ, మాలిగా గౌరీ శంకర్, చీర వెంకటయ్య, మల్యాల లక్ష్మణ్, వీస మస్తాన్ , హనుమాన్ సింగ్, మరాఠీ రమేష్, మరాఠీ శ్రీనివాస్, రుద్ర సదానందం, మోటె జగదీష్, భైరోజు సంతోష్, ఊట్కూరి ఆంజనేయులు, శ్యాంసుందర్,అర్వపల్లి బాబురావు,బాబా పాల్గొన్నారు

